31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం 23 జూన్ 2026 | పేజీలు : 8

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 22 :** ధర్మపురి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పెగడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 68 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు,9 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు సేవ 2లో

## ప్రతి శాఖ భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- ప్రతి శాఖకు వచ్చే ఆరు నెలల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- ఆరోగ్య రంగంలో టీబీ, ఎన్‌సీడీ కేసులపై నెలవారీ పురోగతి వివరాలు చూపించాలి
- గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్
- 99 రోజుల కార్యక్రమం పురోగతి పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక కార్యదర్శి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 22 :** జగిత్యాల జిల్లాలో ప్రతి శాఖ భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి జిల్లా అధికారులతో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు పురోగతి పై ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల వారీగా 99 రోజుల కార్యక్రమాలపై నివేదికలను సమర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ప్రజల నుంచి అందిన దరఖాస్తుల వివరాలు, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గుర్తించిన వినూత్న కార్యక్రమాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం పై రూపొందించే పుస్తకంలో జగిత్యాల జిల్లా విజయగాథలు, ఆవిష్కరణలు, వివిధ శాఖల విజయాలను సమగ్రంగా ప్రతిబింబించాలని సూచించారు. ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ విజయాలను తెలియజేసే మార్గదర్శకంగా ఉపయోగపడే విధంగా పుస్తకాన్ని ప్రత్యేకంగా రూపొందించాలని పేర్కొన్నారు. 99 రోజుల కార్యక్రమం అనంతరం ప్రతి శాఖకు సంబంధించిన తదుపరి ఆరు నెలల కార్యాచరణ ప్రణాళికను శాఖల వారీగా సిద్ధం చేయాలని తెలిపారు. విద్యా వారంలో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి విద్యార్థుల ప్రస్తుత ప్రాథమిక స్థాయి, వచ్చే ఆరు నెలల్లో సాధించాల్సిన లక్ష్యాలను నిర్దిష్టంగా నిర్ణయించాలని సూచించారు. ప్రతి శాఖ సూక్ష్మ స్థాయిలో లక్ష్యాలను రూపొందించి ముఖ్యమంత్రి సమీక్ష సమావేశానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఆరోగ్య రంగంలో గుర్తించిన క్షయవ్యాధి (టీబీ), అంటువ్యాధులు కాని వ్యాధుల (ఎన్‌సీడీ) విషయంలో నెలనెలా సాధించిన పురోగతి వివరాలను స్పష్టంగా చూపించాలని తెలిపారు. గుర్తించిన కేసులు, చికిత్సలో వచ్చిన మెరుగుదలలను నివేదికల్లో ప్రతిబింబించాలని సూచించారు. వివిధ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్‌ను సేకరించి అవసరమైన మెరుగుదలలు చేపట్టాలని సూచించారు. విద్యాశాఖలో పాఠశాల స్థాయిలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రంగంలో గత సంవత్సరంతో పోల్చి ఈ ఏడాది ఎంత మేరకు వృద్ధి సాధించామో విశ్లేషించి నివేదికల్లో ప్రతిబింబించాలని తెలిపారు. యువత, విద్యార్థులను క్రీడల వైపు మరింత ప్రోత్సహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుత పరిస్థితులు, క్షేత్రస్థాయిలో పరిష్కరించిన సమస్యలను శాఖల వారీగా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులను జూన్ 30లోపు పూర్తిగా వినియోగించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రైతు బోనస్ పొందిన రైతుల వివరాలు, వారికి కలిగిన ప్రయోజనాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్ దరఖాస్తులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. రైతులకు యూరియా వినియోగాన్ని తగ్గించడం, పంటల వైవిధ్యీకరణ, ఆయిల్ పామ్ సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ భూముల్లో పంట అవశేషాలకు నిప్పంటించే ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యారంగంలో జగిత్యాల జిల్లా 2లో

### పోలీసు నైపుణ్యాల ప్రదర్శనకు

## డ్యూటీ మీట్ ఉత్తమ వేదిక

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- జిల్లా స్థాయి 3వ పోలీస్ డ్యూటీ మీట్-2026 ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 22 :** పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల్లో మరింత సమర్థవంతంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం అత్యంత అవసరమని,నేర దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ,కేసుల ఛేదన,ప్రజా భద్రత పరిరక్షణ వంటి అంశాల్లో నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న జిల్లా 3వ పోలీస్ డ్యూటీ మీట్-2026 కార్యక్రమాన్ని ఎస్పీ అదనపు ఎస్పీతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ,ఆధునిక దర్యాప్తు పద్ధతులు, ఫోరెన్సిక్ సాంకేతికతలు,నేర పరిశోధన లో అనుసరించాల్సిన ఉత్తమ విధానాల పై అవగాహన పెంపొందించేందుకు డ్యూటీ మీట్ ఒక గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు.పోలీసు శాఖలో ప్రతి అధికారి,సిబ్బంది చట్టాలపై సంపూర్ణ అవగాహనతో 2లో

## కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ దోపిడీ కేసు

- మరో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్
- ఇప్పటివరకు అరెస్ట్ అయిన వారి సంఖ్య 08
- కిచేరిక: సీపీ గౌష్ ఆలం




**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూన్ 22 :** స్థానిక పీఎంజే జ్యువెలరీ షోరూంలో మే 3న జరిగిన సంచలన సాయుధ దోపిడీ కేసులో కరీంనగర్ పోలీసులు మరో కీలక పురోగతి సాధించారు. ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి కీలకమైన ఆధారాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) తెలిపారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు అరెస్ట్ అయిన నిందితుల సంఖ్య 8 కి చేరింది.

**రేపటితో ముగియనున్న ఐదుగురి కస్టడీ**

ఈ నెల 17వ తేదీన కోర్టు అనుమతితో ఆరు రోజుల పోలీస్ కస్టడీలోకి తీసుకున్న ఐదుగురు ముఖ్య నిందితుల (A1 సుబోధ్ సింగ్, A2 రఘునాథ్, A3 రావిష్, A10 అమర్ సింగ్,A11జైనుల్లాబ్దీన్) కస్టడీ రేపటితో ముగియనుంది. కస్టడీ విచారణలో భాగంగా నిందితుడు రఘునాథ్ ఇచ్చిన సమాచారం మేరకు..నేరానికి ఉపయోగించిన టీవీఎస్ అపాచీ బైక్‌ను మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ సమీపం నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**కరీంనగర్ శివారులో ఏడో నిందితుడి అరెస్ట్ - పిస్టల్ స్వాధీనం**

షోరూంలో కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడిన ఐదుగురిలో ఇప్పటికే ఇద్దరు అరెస్ట్ కాగా,తాజాగా మూడోవ్యక్తి అయిన సూర్య మణి ఏ సనోజ్ కుమార్ 2లో

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

**-హాస్టల్, విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-తంగళ్ళపల్లి లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 22 :** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లిలోని సిరిసిల్ల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డైనింగ్ హాల్‌కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడారు. ఈరోజు ఏఏ ఆహార పదార్థాలు వడ్డించారో ఆరా తీశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గోదాంలో బియ్యం,పప్పులు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించారు .ఎంతమంది విద్యార్థులు వచ్చారో ఆరా తీశారు. అనంతరం వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమఅగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణం గా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ తరగతులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. విద్యాలయాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు

**మొదటి పేజీ తరువాయి...**చేయడం తన ప్రధాన బాధ్యత అని అన్నారు. పేద ప్రజల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం కలగంటున్న సొంతింటి స్వప్నాన్ని సాకారం చేయడమే తన లక్ష్యమని, అందులో భాగంగా అర్హులైన నిరుపేదలకు జూలై నెల నాటికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాల కోసం పెగడపల్లి మండలానికి రూ.2.51 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులతో గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని చెప్పారు. అదేవిధంగా, మండల వ్యాప్తంగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని, రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సాగునీటి వసతుల విస్తరణతో పెగడపల్లి మండలాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

## పోలీసు నైపుణ్యాల ప్రదర్శనకు డ్యూటీ మీట్ ఉత్తమ వేదిక

**మొదటి పేజీ తరువాయి...**పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. నేరస్థులను శాస్త్రీయ ఆధారాలతో న్యాయస్థానంలో దోషులుగా నిరూపించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పోలీస్ డ్యూటీ మీట్ ద్వారా పోలీసు అధికారులు,సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, అనుభవాలను పంచుకోవడానికి,వినూత్న ఆలోచనలను పరస్పరం మార్పిడి చేసుకునేందుకు చక్కటి వేదిక అని అన్నారు. ఈ డ్యూటీ మీట్‌లో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్స్,బాంబ్ డిస్పోజల్,డాగ్ స్క్వాడ్ ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్స్,యాంటీ-సబోటేజ్ చెకింగ్, కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ,వీడియోగ్రఫీ,తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు,సిబ్బందికి జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని,అదేవిధంగా జాతీయ స్థాయిలో నిర్వహించే పోలీస్ డ్యూటీ మీట్‌లో విజేతలకు విశేష గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల పోలీసు అధికారుల మధ్య సమన్వయం, సహకారం, వృత్తిపరమైన అనుభవాల మార్పిడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్,సుధాకర్, కరుణాకర్, రవి, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్,వేణు,ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ దోపిడీ కేసు

**మొదటి పేజీ తరువాయి...**(21)ను కరీంనగర్ శివారులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా వచ్చిన సమాచారం ఆధారంగా.. రామడుగు మండల శివారులోని ఎస్ఆర్ఎస్పి కెనాల్ వద్ద గల తాత్కాలిక నిర్మాణ షెడ్ల సమీపంలో కీలక ఆధారాలు సేకరించారు.నేరం జరిగిన రోజు నిందితులు ధరించిన 5 జతల దుస్తులు,3జతల బూట్లు,మూడు నకిలీ టూ వీలర్ ఆర్‌సి కార్డులు, రెడ్ మి మొబైల్ ఫోన్ స్వాధీనం.అక్కడే దాచి ఉంచిన ఒక పిస్టల్ ఒక మ్యాగజైన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**బీహార్‌లో ఎనిమిదో నిందితుడి అరెస్ట్ - ట్రాన్సిట్ వారెంట్**

ఈ కేసుతో సంబంధం ఉన్న మరో కీలక నిందితుడు ఎం.డి. ఆదిల్ ఖాన్ ను బీహార్ రాష్ట్రం, పాట్నాలోని పుల్వారి షరీఫ్ వద్ద కరీంనగర్ ప్రత్యేక పోలీస్ బృందం అరెస్ట్ చేసింది. ఇతడిని తెలంగాణకు తరలించేందుకు స్థానిక కోర్టులో ట్రాన్సిట్ వారెంట్ దాఖలు చేసినట్లు సీపీ తెలిపారు. గతంలో అరెస్ట్ అయిన క్రెటా కార్ డ్రైవర్ జైనులబ్దీన్ కు నేరానికి సహకరించేందుకు ఈ ఆదిల్ ఖానే క్రెటా కారును, నిందితులకు తుపాకులను సరఫరా చేసినట్లు విచారణలో తేలింది.

గమనిక : A12 మహమ్మద్ మెహతాబ్ ఖాన్ నిందితులకు సిమ్ కార్డులు అందించినందుకు గాను అరెస్ట్ కాబడి జైలులో ఉన్నాడు. ఈ నిందితుడిని పోలీసు కస్టడీకి తీసుకోలేదు.



ఈ కేసును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ, టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి,బొల్లం రమేష్, బగ్గని శ్రీనివాస్, తిరుమల్, ప్రకాష్, ఎస్సై శేఖర్ మరియు ఇతర పోలీసు అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

## ప్రతిశాఖ భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

అద్భుతమైన ఫలితాలు సాధించిందని, ఇందుకు సంబంధిత అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాల తరహాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని సూచించారు.కొత్త అడ్మిషన్లన్నీ ఆన్‌లైన్ ద్వారా పూర్తి చేయాలని,మధ్యాహ్న భోజన నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో కమిటీల వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ మార్గదర్శ కాల మేరకు అల్పాహార పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.సీఎం కప్, క్రీడా కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో మరింత అవగాహన కల్పించి ఎక్కువ మంది పాల్గొనేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాల ద్వారా యువతకు లభిస్తున్న ఉపాధి అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల కు ఆర్టీసీ బస్సులను లీజుకు ఇవ్వడం ద్వారా నెలకు సుమారు రూ.67 వేల ఆదాయం లభించే అవకాశాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు .జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మార్చి 6నుంచి జూన్ 12 వరకు జిల్లాలో 99రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు తెలిపారు.సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలవారీగా చేపట్టిన కార్య క్రమాలపై నివేదికలను సమర్పించినట్లు తెలిపారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు నిర్వహించిన పరిశుభ్రత,ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమం లో జిల్లాలోని 385 గ్రామాలు, 136 వార్డుల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి 1,545 ఫైళ్లను పరిష్కరించారు.2,012 కిలో మీటర్ల రహదారులు,1,603 కిలోమీటర్ల కాలువలను శుభ్రం చేశారు. కమ్యూనిటీ సోక్‌పిట్లు, వీఓ భవనాల నిర్మాణ పనులు చేపట్టడంతో పాటు అవసరమైన గ్రామాల్లో కొత్త బస్ స్టాప్‌ల నిర్మాణం ప్రారంభించారు. కొత్త బోర్‌వెల్లు, విద్యుత్ కనెక్షన్లకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించారు.ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను నిర్వ హించి 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. ఫుడ్ సేఫ్టీ, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, సురక్షిత మాతృత్వ దినోత్సవం, ప్రపంచ హోమియోపతి దినోత్సవం, డ్రగ్స్ కంట్రోల్ కార్యక్రమాలు నిర్వహించారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు "అరైవ్ అలైవ్"కార్యక్రమం కింద రోడ్డు భద్రత పై 182 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు బాలల భద్రత వారోత్సవాలు నిర్వహించి అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించారు. 27 కేసులను గుర్తించారు. మే 4 నుంచి 10 వరకు వ్యవసాయ వారోత్సవాలను నిర్వహించి రైతు భరోసా, నానో యూరియా వినియోగం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు,వరి మిగులు దహనం నివారణ,వ్యవసాయ యాంత్రీకరణ,ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటలు, నేల ఆరోగ్య నిర్వహణపై విస్తృత ప్రచారం చేపట్టారు. మే 11 నుంచి 16 వరకు నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల కు సంక్షేమ శాఖ మంత్రి చేత రూ.10 వేల ప్రోత్సాహక నగదు అందజేశారు. మే 18 నుంచి 23 వరకు యువజన, క్రీడా వారోత్సవాలు నిర్వహించారు. మే 25 నుంచి 30 వరకు 18 కొత్త అంగన్‌వాడీ భవనాలను నిర్మించగా, నాలుగు భవనాలను ప్రారంభించారు. మరో 18 భవనాలను ప్రారంభానికి సిద్ధం చేశారు. మహిళల భద్రతపై 25 అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు.జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.గృహ నిర్మాణ కార్యక్రమంలో మొత్తం 10,860 ఇళ్లకు మంజూరు లభించగా, 7,870 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. 1,532 ఇళ్లు పూర్తై సంక్షేమ వారోత్సవాల్లో గృహ ప్రవేశాలు నిర్వహించారు.జగిత్యాల జిల్లాలో అమలవుతున్న ఉత్తమ విధానాలు,గత ఏడాది సాధించిన ప్రగతి,ప్రస్తుత ఏడాది లక్ష్యాలు,ఈ ఏడాది నమోదైన వృద్ధి స్పష్టంగా కనిపించే విధంగా ప్రతి శాఖ 99 రోజుల కార్యక్రమ నివేదికలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రాబోయే రెండు నెలల్లో మొక్కల నాటకం లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. 99 రోజుల కార్యక్రమం పూర్తయిన అనంతరం ప్రత్యేక విలేకరుల సమా వేశం నిర్వహించి జిల్లా విజయాలను ప్రజలకు తెలియజేస్తామని, కార్యక్రమం అమలులో ఉన్న సమయంలో కూడా ప్రత్యేక విజయగాథలను ప్రచారం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.విద్యాశాఖ లో జగిత్యాల జిల్లా రాష్ట్రస్థాయిలో 17వ స్థానం నుంచి 4వ స్థానానికి చేరుకుందని తెలిపారు.పదో తరగతి పరీక్షల్లో 500 మంది విద్యార్థులు 550కుపైగా మార్కులు సాధించారని, 150మంది విద్యార్థులు ఐ.ఐ.ఐ.టీ.లలో ప్రవేశాలు పొందినట్లు వెల్లడించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 65 వేల మంది విద్యార్థుల ప్రభుత్వ పాఠశాలల ప్రవేశాల లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్, సి.పి.వో సత్యం,జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి,డి.ఆర్.డి.వో రఘువరన్,జిల్లా వైద్య శాఖ అధికారిణి సుజాత,డి.పి.వో మదన్ మోహన్,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,భాస్కర్,సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లేజర్ పద్ధతిలో అర్షమొలల శస్త్ర చికిత్సలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 22 :** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో లేజర్ పద్ధతి ద్వారా అర్షమొలల ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఆసుపత్రిలో సాధారణంగా ఫైల్స్ ఆపరేషన్లు జరుగుతూ ఉంటాయి, కానీ లేజర్ పద్ధతిలో శస్త్ర చికిత్స చేయడం ఇదే మొదటిసారి. ఈ రకమైన సర్జరీలో కోత మరియు కుట్టు అనేవి ఉండవు. నొప్పి కూడా తక్కువగా ఉంటుంది. రెండు రోజులలో పేషెంట్ తన యొక్క అన్ని పనులు చేసుకోగలడు. ఈ తరహా వైద్యం కార్పొరేట్ వైద్యం కరీంనగర్ లోనే చాలా తక్కువ ఆసుపత్రులలో ఇలాంటి సర్జరీలు నిర్వహిస్తారు. మరియు ఈ రకమైన సర్జరీలో ప్రభుత్వ ఆసుపత్రుల లో చేయడం చాలా అరుదు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంతటి గణనీయ మైన అభివృద్ధికి కారణమైన ప్రభుత్వ విప్ మరియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కి మరియుజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ప్రజలు పెద్దపల్లి జిల్లా ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న అధునాతన మైన సేవలను వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (22) :** విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం ఎఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని రైతు వేదికలలో మంగళవారం 23నుండి 30వరకు విత్తన మేళాలను నిర్వహిసన్తు,ఈ విత్తన మేళాలలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల నాణ్యమైన వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయి. రైతులు తమ అవసరాలకు అనుగుణం గా ఒకే చోట నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడిందని,పంటలలో సమర్థ వంతమైన పోషక నిర్వహణకు ఉప యోగపడే నానో యూరియా,నానో డీఏపీ కూడా రైతులకు అందుబాటులో ఉంచబడతాయని. రైతులు వీటి వినియోగం ద్వారా ఎరువుల సామర్థ్యా న్ని పెంచుకొని సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చ అన్నారు.ప్రస్తుత వానాకాల సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ఇబ్రహీంపట్నం మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ సమీప రైతు వేదికను సందర్శించి అవసరమైన విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీని కొనుగోలు చేసుకోవాలని ఎఓ రైతులకు సుచన చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 22 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్‌తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్‌లత మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 113 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగుచర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన 182 పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ మెమో జారీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్,జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, జూన్ (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పిస్తూ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే విధానం , బుకింగ్ అనంతరం ఎంపిక చేసుకున్న డీలర్ వద్ద యూరియా పొందే ప్రక్రియను రైతులకు సోమవారం ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. రైతులు తమ మొబైల్ ఫోన్లలో స్వయంగా యాప్‌లో నమోదు చేసుకుని యూరియా బుకింగ్ చేసుకున్నారు.యాప్ వినియోగం సులభంగా ఉండటంతో రైతులు సానుకూలంగా స్పందించారు. మండలంలో ఇప్పటివరకు 2,823 మంది రైతులు 2,877 బుకింగ్‌లు నమోదు చేసుకోగా, 8,758 యూరియా బస్తాలు బుక్ చేయబడ్డాయి. అందులో 6,790 యూరియా బస్తాలను రైతులు ఇప్పటికే కొనుగోలు చేశారు. ప్రస్తుతం మండలంలో 8,558 యూరియా బస్తాల నిల్వ అందుబాటులో ఉంది. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు ఇంటి వద్ద నుంచే సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని, మండలంలోని రైతులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్‌కుమార్ పేర్కొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పించాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూన్ 22 :** సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ సోమవారం మెట్‌పల్లిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) కి వినతి పత్రం సమర్పించారు. అనుకూలంగా స్పందించిన ఆర్డీఓ పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారికి ఈ వినతి పత్రాన్ని సిఫార్సు చేస్తూ పంపించారు.ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు ఒక వారధిలా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిజం వృత్తినే ఒక సామాజిక సేవగా భావిస్తూ పనిచేస్తున్న చాలామంది జర్నలిస్టులు ప్రస్తుతం చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించే ఆర్థిక స్తోమత లేక ఎంతోమంది జర్నలిస్టు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని వారు వివరించారు. కావున, మానవతా దృక్పథంతో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పించడానికి ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు కూడా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎండపల్లి ఎంపీపీఎస్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చురకలు విలేకరి ఎండపల్లి, జూన్ 21 :** ఎండపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు వివిధ రకాల యోగాసనాలు ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాశెట్టి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యోగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ముఖ్యమైన భాగమని తెలిపారు. యోగ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగం రమేష్, మొగురం శ్రీధర్,సుబ్బని తిరుపతి,పరిసే రాజశేఖర్,రాజోజి శ్రీదేవి,సంధ్య, పుష్పలతతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ ఉద్యోగులపై నిరాధార ఆరోపణలు సరికావు

**చురకలు విలేకరి,జగిత్యాల, జూన్ 22 :** జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓ విద్యుత్ వినియోగదారు గత కొంతకాలంగా విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ శాఖ నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బందితో పాటు విజిలెన్స్ విభాగం అధికారులు నిర్వహించిన తనిఖీల సందర్భంగా సంబంధిత వినియోగదారుడి విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌ను నిలిపివేశారు.అయితే, ఈ చర్యకు జగిత్యాల ఏడీఈ జవహర్లాల్ నాయక్ వ్యక్తిగతంగా కారణమంటూ కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఏడీఈ జవహర్లాల్ నాయక్ స్పష్టం చేశారు. శాఖ నిబంధనలు, బకాయిల వివరాల ఆధారంగానే చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఏడీఈ జవహర్లాల్ నాయక్‌పై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని విద్యుత్ శాఖ ఉద్యోగులు, సంఘం నాయకులు సునావత్ రామ్‌జీ తదితరులు తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో భాగంగా తీసుకునే అధికారిక చర్యలను వ్యక్తిగత కోణంలో చిత్రీకరించడం బాధాకరమని వారు పేర్కొన్నారు.ఇలాంటి నిరాధార ఆరోపణలు క్షేత్రస్థాయిలో పనిచేసే విద్యుత్ ఉద్యోగుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు నిరంతరం విద్యుత్ సేవలు అందించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ఉద్యోగుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అసత్య ప్రచారాలతో ఉద్యోగుల ప్రతిష్టను దెబ్బతీయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు.

# మొక్కజొన్న రైతుల ఖాతాలో డబ్బులు వేయ్యాలి

**- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రమేష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (22) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెక్కజొన్న పంట ను విక్రయించిన రైతులకు ఖాత లలో డబ్బులు వేయ్యలని తెలుగుదేశం పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గుజ్జుల రమేష్ అన్నారు. ఈసందర్భం గా సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో అయాన మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో రైతుల బ్యాంకు ఖాతాలకు చెల్లించకపోవడం వల్ల అప్పుల భారం, పిల్లల చదువుల ఫీజులు, మరోవైపు వానకాలం సీజన్‌కు అవసరమైన వ్యవసాయ పెట్టుబడులతో అన్నదాతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. నెలలు గడిచిన ఎందుకు డబ్బులు వేయటం లేదని, వెంటనే ఇబ్రహీంపట్నం మండలం కొనుగోలు చేసిన మెక్కజొన్న రైతులకు డబ్బులు వేసెల జిల్లా అదికారులు చోరవ చుపాలని రమేష్ కోరారు.

### లక్ష్యంతో కూడిన ప్రణాళికలు రూపొందించి

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్**
**-జిల్లాలోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి**



**చురకలు విలేకరి, కొడిమ్యాల/ మల్యాల,జూన్ 22 :** లక్ష్యంతో కూడిన ప్రణాళికలు రూపొందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రత్యేక కార్యక్రమం అమలు పై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌తో కలిసి సోమవారం జగిత్యాల జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, బోధన విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు పై జిల్లా విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.పూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమైన రాబోయే పరీక్షల కోసం ఇప్పటి నుంచే లక్ష్యంతో కూడిన ప్రణాళిక రూపొందించుకుని కష్టపడి చదవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పట్టుదలతో శ్రమించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల కు ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు,నోటుబుక్కులు పూర్తిగా అందాయా అని ఆరా తీశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలు, కోడిగుడ్ల సరఫరా,విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు,బోధన నిర్వహణపై ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్న ఆమె, గత సంవత్సర ఎస్ఎస్సి ఫలితాల పై జిల్లా విద్యాశాఖాధికారి నుండి సమాచారం సేకరించారు.అనంతరం పాఠశాలలోని డైనింగ్ హాల్, మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించారు. ఎం.డీ.ఎం నిర్వాహకులతో మాట్లాడి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలని, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహణ చేపట్టాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో కిచెన్ గార్డెన్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించిన ఆమె,మధ్యాహ్న భోజన పథక నిర్వహణ లో ఎల్పీజీ గ్యాస్ వినియోగంపై కూడా వివరాలు తెలుసుకున్నారు.చివరగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యను జీవితం లో అత్యంత విలువైన సంపదగా భావించి క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులోఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌తో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత,వైద్య సిబ్బంది పనితీరు,ఆరోగ్య కేంద్రంలో ఉన్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు కొనసాగించాలని సూచించారు.తదుపరి మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరియు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పురోగతి, ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం గురించి వివరాలు తెలుసుకున్నారు. పూర్తయిన ఇళ్లను సందర్శించి పరిశీలించి,ఇళ్లు ఎంతో నాణ్యంగా మరియు ఆకర్షణీయంగా నిర్మించ బడినట్లు అభినందించారు.అలాగే నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను కూడా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల సాకారం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము,డిపిఓ మదన్మోహన్,స్థానిక తహసీల్దార్,ఎంపీడీవో,జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి

**-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 22 :** యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే విధంగా పట్టుదలతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ యువత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో అభ్యర్థులు జర్మన్ భాషను ఇష్టంగా నేర్చుకోవాలని సూచించారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులు తమ తల్లిదండ్రులను సంతోషంగా చూసుకోవాలని, ఇతరులకు ఆదర్శంగా నిలిచి మరింత మందికి అవకాశాలు కల్పించేలా కృషి చేయాలని తెలిపారు. విదేశాలలో స్థానిక నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, పనిలో బాస్ మేనేజ్మెంట్ 70 శాతం ఉంటే పని 30 శాతం ఉంటుందని, అభ్యర్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యువతలో క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనపై దృష్టి ఉండాలని, జర్మన్ భాషను నేర్చుకోవడానికి ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు. జర్మనీలో ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో శిక్షణ పొందితే విజయం సాధిస్తారని అన్నారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ శిక్షణ కేంద్రంలో అందిస్తున్న జర్మన్ భాషా శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. భాష శిక్షణను నిదానంగా, స్పష్టంగా నేర్చుకోవాలని శిక్షణ కాలం పూర్తి అయ్యేసరికి భాషపై పట్టు సాధించాలని, నైపుణ్యం సంపాదించాలని తెలిపారు. విదేశాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూన్ 22 :** ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన కంఠం రూప పురుషోత్తంకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సోమవారం మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పంపిణీ చేశారు.టీపీసీసీ డెలిగేట్ జువ్వాడి సుజిత్ రావు ఆదేశాల మేరకు ఈ చెక్కును లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ...పేద ప్రజల ఆరోగ్య,ఆర్థిక అవసరాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు.నియోజకవర్గం లోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ నాయకత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.తమకు ఆర్థిక సహాయం అందేలా సహకరించిన సుజిత్ రావుకు,కాంగ్రెస్ నాయకులకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,కూన సాయి తేజ ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జూన్ 22 :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని గ్రామస్తులందరు ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ అన్నారు.మెట్ పల్లి మండల జగ్గసాగర్ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ పుల్లజగన్ ఆధ్వర్యములో విద్యర్థులకు సామూహిక విద్యాబ్యాసం నిర్వహించారు.ప్రభుత్వం అందించే ఉచిత పుస్తకాలు దుస్తులు, మధ్యాహ్న భోజనం సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లితండ్రులకు సూచించారు.అనంతరం పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమలో హెచ్ఎం సుజాత,ఉపాధ్యాయులు లక్ష్మన్, మధుర,తేజ,లక్ష్మి పాల్గొన్నారు.

## ఉపసర్పంచుల సమస్యలను పరిష్కరించాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 22 :** ఉపసర్పంచుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు దగ్గుల వీరేశం ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు మండల ఉపసర్పంచులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపసర్పంచులకు చెక్పవర్ రద్దు చేస్తారని వార్తలు వస్తున్నాయని, దీంతో ఉపసర్పంచులు ఆందోళన నెలకొందని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో ప్రజాసేవ చేస్తున్న ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు గౌరవ వేతనం మంజూరు చేయాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నారపాక రమేష్, ప్రధాన కార్యదర్శి తరాళ్ల మల్లేశం, కోశాధికారి జక్కుల నాగరాజ్, సలహాదారు శీలం లింగన్న, మండల కార్యవర్గ సభ్యులు ఎనగంటి జితేందర్, ఎనగంటి రమేష్, సంగ గంగన్న, చిక్రం అంజన్న, పట్టం స్వర్ణలత– రమేష్ బత్తుల పద్మ–రాజేష్, సీతారాం మహేష్, మల్లేశం, వివిధ గ్రామాల ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా భోయిని మహదేవ్

**-కార్యదర్శిగా గుర్రాల రాజిరెడ్డి ఏకగ్రీవం**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 22 :** ఎల్లారెడ్డిపేట లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా గొల్లపల్లి గ్రామానికి చెందిన భోయిని మహదేవ్ , కార్యదర్శిగా గుర్రాల రాజిరెడ్డిని ట్రెజరర్‌గా వంగ శ్రీకాంత్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం ఎల్లారెడ్డిపేట లైన్స్‌క్లబ్ భవనంలో 16వ క్లబ్ ఇన్స్టాలేషన్ 2026-2027 సంవత్సర ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఇన్స్టాలేషన్ ఆఫీసర్ సీనియర్ లయన్ అనంతుల శివప్రసాద్ చే నూతన అధ్యక్షులుగా లయన్ బోయిని మహదేవ్,సెక్రటరీగా గుర్రాల రాజిరెడ్డి,ట్రెజరర్‌గా వంగ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుల నాయిని భాస్కర్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను ఆరోగ్యపరమైన సేవా కార్యక్రమాలను,సామాజిక సేవ కార్యక్రమాలను కొనియాడుతూ,నూతన కార్యవర్గం కూడా భవిష్యత్తు లోపల మంచి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల కు మంచి సేవా కార్యక్రమాలు అందించాలని ఆకాంక్షిస్తూ,320+ డిస్టిక్ లోనే ప్రథమ స్థానంలో ఉండాలని సూచించడం జరిగింది, వీరితో పాటు 14 మంది డైరెక్టర్లను వివిధ హోదాల్లో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రీజినల్ చైర్ పర్సన్ మారం కుమార్,జోనల్ చైర్ పర్సన్ పయ్యావుల రామచంద్రం,ఫాస్ట్ ప్రెసిడెంట్ నంది కిషన్,సద్ది లక్ష్మారెడ్డి,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, కొలనురు శంకర్, ఫాస్ట్ సెక్రెటరీ పెంజర్ల శ్రీనివాస్, ట్రెజరర్ రాగుల ముత్యంరెడ్డి,ఫాస్ట్ ఉపాదక్షులు పెంజర్ల దేవయ్య,రాగుల లింగ రెడ్డి,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చీటి లక్ష్మణరావు కొండ ఆంజనేయులు గౌడ్,బందారపు లక్ష్మారెడ్డి,మల్లారెడ్డి,పెంజర్ల రవి, పల్లి సాంబశివరావు,అల్లాడి బాలకృష్ణ, నూతన లయన్ సభ్యులు కుంభాల సుధాకర్ రెడ్డి,సాయి కిరణ్ నాయక్, గుల్లపెల్లి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోఫీనగర్ గురుకుల పాఠశాలలో

# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 22 :** విద్యార్థులకు అందుతున్న వసతులు,భోజన నాణ్యతను క్షేత్రస్థాయి లో స్వయంగా పరిశీలించేందుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,మండల ప్రత్యేక అధికారి బి.వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం సోఫీనగర్‌లోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ గదులు, వంటశాల,పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు,సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని,వసతుల విషయంలో రాజీపడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం వారి విద్యాభ్యాసం,పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ముచ్చటించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పౌష్టికాహారం అందుతున్నదా లేదా అని విద్యార్థులను అడిగి నిర్ధారించుకున్నారు. చదువులో ఏవైనా సందేహాలు ఉన్నా, సమస్యలు ఎదురైనా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమం,పాఠశాల అభివృద్ధి విషయంలో ఉపాధ్యాయులు, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో ప్రిన్సిపల్ డానియల్,ఎం. ఈ. ఓ పద్మ, ఉపాధ్యాయులు కల్పన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు వనభోజనాలు

**-వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంట పిల్లలను చల్లగా చూడాలని గ్రామ దేవతలకు మొక్కులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 22 :** ఎల్లారెడ్డిపేట పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీఆంజనేయస్వామికి శ్రీ రుక్మిణి సత్యభామ సమేతశ్రీ వేణు గోపాలస్వామికి గ్రామ దేవతలైన పోచమ్మ మైసమ్మ దుర్గమ్మ సార్గమ్మ పోలేరమ్మ మైసమ్మ కట్ట మైసమ్మ ఎల్లమ్మ నల్లపోచమ్మ తల్లులకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంట పిల్లలను చల్లగా చూడాలని కోరుతూ గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. హిందూ సనాతన ధర్మం ప్రకారం అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారంగా ప్రతి ఏటా వనభోజనాలకు వెళ్లి గ్రామదేవతల కు మొక్కులు చెల్లించుకుంటామని అదేవిధంగా ఈసారి కూడా మొక్కలు చెల్లించుకోవడం జరిగిందని మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు వడ్నాల నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు తీపి వంటలను చేసి మహిళలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు నంది కిషన్ మీసం రాజ్యం బందారి బాలిరెడ్డి మేగీ నర్సయ్య,బాధ రమేష్ వడ్నాల లక్ష్మణ్ వడ్నాల ఆంజనేయులు అల్లం నారాయణ దేవయ్య కటుకం రామచంద్రం తేలు శంకర్ బాధ ఎల్లం బాధ రమేశ్,ఎండపెల్లి కిరణ్ బాధ పరశురాములు బాధ తిరుపతి సల్వాల శ్రీనివాస్ సాన రవి సాన మల్లేశం సాన యాదగిరి జవ్వాజీ కొమురయ్య యాదగిరి రామస్వామి మున్నూరు కాపు పట్టణ సంఘం యువజన సంఘం సభ్యులు మహిళలు అందరు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ




**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 22 :** మెట్ పల్లి మండల పరిషత్ కార్యాలయ నూతన ఎంపీడీఓగా వి.మహేందర్ రెడ్డి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా ఇదివరకు మెట్ పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన మోత్కుకురి సురేష్ సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంకు బదిలీపై వెళ్లగా ఇంచార్జ్ ఎంపీడీఓగా కోరుట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి వోదెల రామకృష్ణ భాద్యతలు స్వీకరించగా ప్రస్తుతం పూర్తి స్థాయి ఎంపీడీఓ భాధ్యతలను మహేందర్ రెడ్డి తీసుకున్నారు. గతంలో ఈయన ధర్మపురి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీవో గా బాధ్యతలు నిర్వర్తించి పదోన్నతి పై మెట్ పల్లి మండల పరిషత్ కు రావడం జరిగింది.

# ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**-ఇసుక క్వారీ ప్రారంభం**



**చురకలు ప్రతినిధి,వీణవంక, జూన్, 22 :** వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇసుక క్వారీని స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఆవుల తిరుపతి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, సాంప్రదాయబద్ధంగా రిబ్బన్ కత్తిరించి క్వారీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వ నిబంధనలు పాటించి ప్రతి ఒక్కరు వాహనాలు నడపాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్పంచ్ రామిరెడ్డి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,సాహెబ్ హుస్సేన్,కొమ్మిడి రాకేష్ రెడ్డి, ఎల్లారెడ్డి,నల్ల కొండారెడ్డి శ్రీపతి రెడ్డి,లక్ష్మణ్,సోహెల్ చల్లూరు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు శివరాత్రి తిరుపతి,మొగిలిపాక సతీష్,శివరాత్రి ఆంజనేయులు,తిరుపతి,కిరణ్,రాజయ్య సమ్మయ్య షాబుద్దీన్ కార్తీక్ ఆంజనేయులు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీఈ 25% కోటా అమలు చేయాలి



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 22 :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణ,మండలంలో ప్రైవేట్ స్కూళ్లు ఆర్టీఈ చట్టం ప్రకారం పేద పిల్లలకు 25% ఉచిత సీట్లు ఇవ్వడం లేదని 'మన బడి పరిరక్షణ' టీం ఈరోజు సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మన బడి పరిరక్షణ టీం చైర్మన్ సుంకేట మహేష్ బాబు మాట్లాడుతు ఎంఈఓ "ప్రభుత్వం రియాంబర్స్‌మెంట్ ఇవ్వట్లేదు" అని చెప్తున్నారు. కానీ చట్ట ప్రకారం ముందు అడ్మిషన్లు ఇచ్చి తర్వాత క్లెయిమ్ చేసుకోవాలని ఉద్యమకారులు తెలిపారు. సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారికి లేఖ రాశారు. 2026-27 నుండి 25% సీట్లు 100% భర్తీ చేయాలి. నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి. లేని యెడల విద్యార్థి సంఘాలు తల్లి తండ్రుల తో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ఉద్యమకారులు హెచ్చరించారు.

# విద్యార్థులకు స్కాలర్ షిప్ అందజేత



**చురకలు విలేకరి,గొల్లపల్లి, జూన్ 22 :** గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో సోమవారం ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం ఎడమల భోజేందర్ రెడ్డి పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించి చిర్ర వైష్ణవికి 15 వేల రూపాయలు,ద్వితీయ స్థానం సాధించిన బండారు కీర్తి కి 10 వేల రూపాయలు అలాగే తృతీయ స్థానం సాధించిన రంగు రసజ్ఞకి 5వేల రూపాయలు ప్రోత్సాహకంగా అందించారు. అలాగే ఈ విద్యాసంవత్సరం కూడా స్కాలర్షిప్ ను యథావిధిగా కొనసాగిస్తాం అని భోజేందర్ రెడ్డి తెలపారు. ఈ కార్యక్రమం లో యూత్ నాయకులు అవారి చందు,శంకర్ రావు పెట్ ఉప సర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి,గోలి రమేష్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి రవి ,కళ్యెం కిషోర్ కుమార్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అలాగే మల్లన్నపేట్ హై స్కూల్ లో ప్రథమ స్థానం సాధించిన పడాల అక్షయ కి 10 వేల రూపాయలు,ద్వితీయ స్థానం సాధించిన మామిడిపేల్లి సాహిత్య కి 5 వేల రూపాయల పారితోషికం ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం ఎడమల భోజేందర్ రెడ్డి మల్లన్నపేట్ గ్రామ సర్పంచ్ సిద్ధెంకి లక్ష్మీ మల్లారెడ్డి ,శంకర్ రావు పెట్ సర్పంచ్ గోలి గంగారెడ్డి ,వెంగళాపూర్ సర్పంచ్ రామ్ రెడ్డి చేతుల మీదుగా అందించారు.

# వీణవంక,కోర్కల్ చేనేత సహకార సంఘాల ఎన్నిక ఏకగ్రీవం

**-వీణవంక చేనేత సహకార సంఘం అధ్యక్షురాలుగా జడల పద్మలత**



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 22 :** వీణవంక చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేనేత నూతన సంఘం అధ్యక్షురాలుగా జడల పద్మలత,ఉపాధ్యాక్షుడు ఉయ్యాల రాజయ్య,కోశాధికారి చిందం సదానందంతో పాటు నూతన డైరెక్టర్ ల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికైన వారికి జిల్లా ఎన్నికల అధికారిని జి.రూప,అసిస్టెంట్ అక్బర్లు నియామక పత్రాలు అందించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన చేనేత సంఘం అధ్యక్షురాలు జడల పద్మలత మాట్లాడుతూ..తన ఎన్నికకు సహకారించిన డైరెక్టర్ లకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత సహకార సంఘం అభివృద్ధి కోసం తన వంతు సహాయసహాకారులు అందిస్తానని అన్నారు.డైరెక్టర్లు ఉయ్యాల పద్మ,వలస సరోజన,వంగ రాంచంద్రం, ఉయ్యాల విజయ, ఉయ్యాల హేమలత, వంగ రమేష్ లు పాల్గొన్నారు.

**కోర్కల్ చేనేత సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం**

**అధ్యక్షుడుగా అడిగొప్పుల సత్యనారాయణ**

వీణవంక మండలంలోని కోర్కల్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఎన్నికలను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.చేనేత నూతన సంఘం అధ్యక్షుడిగా అధ్యక్షుడు అడిగొప్పుల సత్యనారాయణ, ఉపాధ్యాక్షురాలు అడిగొప్పుల నిర్మల, కోశాధికారి బొద్దుల భావనఋషి,తో పాటు నూతన డైరెక్టర్ల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికైన వారికి జిల్లా ఎన్నికల అధికారి పి.సురేందర్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చేనేత సంఘం అధ్యక్షుడు అడిగొప్పుల సత్య నారాయణ మాట్లాడుతూ..తన ఎన్నికకు సహకారించిన డైరెక్టర్లకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కోర్కల్ చేనేత సహకార సంఘం అభివృద్ధి కోసం తన వంతు సహాయసహాకారులు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జక్కు అరుణ,దూడం సంజీవులు,మార్త అశోక్,సిరిపురం శంకరయ్య,సింగం కుమార స్వామి, సింగం రామస్వామి పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 22 :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.చెన్నూరు పట్టడానికి చెందిన లింగ కృష్ణ తాను టైల్స్, మార్బుల్ వ్యాపారం నిర్వహిస్తున్నానని, అన్ లోడింగ్ సమయంలో హమాలీలు అధిక ధరలు చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.మంచిర్యాల పట్టణానికి చెందిన దోమల చంద్రశేఖర్ తన కూతురు మందమర్రిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఆరవ తరగతి పూర్తి చేసిందని, మంచిర్యాల లోని వసతిగృహానికి బదిలీ చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నెన్నెల మండలం కోనంపేట గ్రామ రైతులు తమకు ముఖ్యమంత్రి గిరి వికాస్ పథకం కింద మంజూరైన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన చిలుక పద్మ తాము ఉంటున్న రేకుల ఇల్లు శిథిలావస్థకు చేరుకుందని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి పట్టణానికి చెందిన మాగంటి సౌభాగ్యవతి తాను భూభారతి పోర్టల్లో పాస్ పుస్తకం వివరాల సవరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని,దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.మందమర్రి మండలం అమరవాదికు చెందిన తోటపల్లి లత తన భర్త మరణించినందున జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నానని,ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతానికి చెందిన గొట్టె నరేందర్ బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లిలో అనుమతులకు మించి మట్టి తవ్వకాలు జరిగాయని,ఈ విషయమై పూర్తి విచారణ చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన సముద్రాల శంకర్ తమ గ్రామంలోని చెరువులపై జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించి చెరువులను పునరుద్ధరించాలని,శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ నెల 29, 30 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 1 వేయి 836 సిబ్బంది 459 బూత్ ల ద్వారా పోలియో చుక్కల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలియో వ్యాక్సిన్ సురక్షితమైనదని, అనారోగ్యంగా ఉన్నవాళ్లు కూడా ఈ వ్యాక్సిన్ వేసుకోవచ్చని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి జనిత, కీటక జనిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, అన్ని శాఖల సమయంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాను పోలియో రహిత, ఆరోగ్య మంచిర్యాల గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు.

# నేడు మండలంలో విత్తనమేళా



**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 22 :**

బీర్పూర్ మండలంలోని కండ్లపల్లి, కొల్వాయి రైతు వేదికల్లో విత్తనమేళా నిర్వహిస్తున్నట్లు బీరపూర్ మండల వ్యవసాయాధికారి ఎన్. తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని విత్తన డీలర్లు నేడు జరిగే విత్తన మేళాకు హాజరు కావాలని, మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మేళాలో వరి, కందులు, పెసర్లు, ఇతర విత్తన మేళాలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అయ్యోరి వినోద్, వద్లూరి శిరీష, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 22 :** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గుడిసెల్లో నివసించే అర్హులైన పేదలందరికీ రెండో దశలో ఇందిరమ్మ ఇండ్లను అందివ్వాలని తెలిపారు.రెండో దశలో మంజూరైన ఇండ్లు, దరఖాస్తుల పరిశీలన,అనుమతించిన ఇండ్లు,ఎంపీడీవో లాగిన్ ల నుండి కలెక్టర్ లాగిన్లకు పంపిన ఇండ్లు, తదితర వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి లో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. అనుమతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. రోజు వారీగా సంబంధిత రిపోర్టులన్నీ తమకు అందజేస్తూ ఉండాలని వివరించారు. ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర కీలకం

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 22 :** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్లో సోమవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బీఎల్ఓ,సూపర్ వైజర్లకు నిర్వహించి అవగాహన శిబిరానికి ఆయన ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తిని కలిగి ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటర్ల జాబితా ఎంతో అవసరమని అన్నారు.ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు చేసుకోవడం ఎంత ముఖ్యమో, జాబితాలోని అర్హులైన వారి పేర్లు తొలగింపునకు గురి కాకుండా చూసుకోవడం అంతే ముఖ్యమన్నారు. కేంద్ర చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఓటర్ల పేర్లు జాబితా నుంచి అక్రమంగా తొలగింపునకు గురి కాకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడం, తప్పులు ఉండటం లేదా చిరునామా మార్పులు వంటి పొరపాట్లను వెంటనే సవరించుకోవాలని ఆయన సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడూతూ ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేయించుకోవడం, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.సర్ విధులు నిర్వహించే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ శిబిరంలో తహసీల్దార్లు కర్ర శ్రీనివాస్ రెడ్డి(తిమ్మాపూర్),ఇప్ప నరేందర్ (గన్నేరువరం),సురేష్ (ఇల్లంతకుంట),శ్రీకాంత్ (బెజ్జంకి),విజయ్ కుమార్ (మానకొండూర్),కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణితోపాటు పలువురు ఆర్ఐలు పాల్గొన్నారు.

# పాత బస్టాండ్ వద్ద పోలీసు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి

**-బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 22:** జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత పెట్రోల్, డీజిల్ పంపును తక్షణమే ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, పాత బస్టాండ్ సమీపం లోని పోలీసు క్వార్టర్స్ స్థలాన్ని వాణిజ్యపరంగా వినియోగించే అవకాశం ఉందన్నారు. ఆ ప్రదేశంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే వాహనదారులకు మెరుగైన సేవలు అందడంతో పాటు ట్రాఫిక్ రద్దీ సమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ ప్రతిపాదనకు సంబంధించి జిల్లా పోలీసు శాఖ ఉన్నతాధికారుల అనుమతులు కూడా లభించినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. ఈ పెట్రోల్ బంక్ ఆదర్శవంతంగా నిర్వహించబడితే వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించే అవకాశం ఉంటుందని చెప్పారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పంపు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. జిల్లా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెట్రోల్ బంక్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రికి రాసిన లేఖ ప్రతిని పోలీసు ఉన్నతాధికారులకు పంపడంతో పాటు సోమవారం జగిత్యాల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిసి లేఖను అందజేసినట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు.

# మొహరం పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 22 :** మొహరం పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మామిడి భగవాన్ రెడ్డి లతో కలిసి వివిధమండలాల తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 26న జరగనున్న మొహరం పండుగను మత సామరస్యంతో శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. మొహరం పండుగ పురస్కరించుకొని పీరీల నిర్వహణ, ఊరేగింపు కొరకు సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, ఇతర సౌకర్యాలపై శ్రద్ధ వహించాలని, ప్రార్థన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల



పరిరక్షణకు పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రార్థనా మందిరాలు, పీరీల దగ్గర పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులలో సరైన లైటింగ్ వ్యవస్థ నిర్వహించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని, జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో గ్యాస్ విషయంలో ఎవరికీ ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.

# ఈదురుగాలుల పట్ల విద్యుత్‌శాఖ వారు అప్రమత్తంగా ఉండాలి

**-రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి**
**-నకిలీ విత్తనాలపై నిఘా పెట్టాలి**
**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) జూన్ 22 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయం లో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో మరియు జిల్లా సహకార అధికారి అలాగే ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులతో వానాకాలం సీజన్ పట్ల ముందస్తుగా సమీక్షా సమావేశం ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం లో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ..వానాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ అధికారులు మరియు విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. నియోజకవర్గంలో అవసరమైన కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అలాగే వానకాలంలో ఈదురు గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటాయని వాటిని దృష్టిలో ఉంచుకొని రైతులకు మరియు వినియోగదారులకు ఎలాంటి అంతరాయాలు లేకుండా చూసుకోవాలి తెలిపారు. పెద్దపల్లి ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నూతనంగా నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డు లో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటిని సురక్షితమైన, అనువైన ప్రదేశాల్లోకి మార్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించడం జరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని నియోజకవర్గంలో ఎలెక్ట్రిక్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచనలు చేశారు. వానాకాలం సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు మరియు విత్తనాలు సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ అధికారు లకు ప్రభుత్వ విప్ విజయరమణ రావు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు అందరూ ముందస్తు ప్రణాళికలతో వ్యవహరించి రైతన్నలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మార్కెట్లో నకిలీ విత్తనాలపై నిఘా ఉంచి వాటి అమ్మకాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఏ ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాల బారిన పడకుండా చూసుకోవాలని ఆదేశించారు. విత్తనాలు అనేవి నిబంధనలకు అనుగుణంగా సజావుగా అమ్మకాలు సాగేలా చర్యలు తీసు కోవాలని అలాగే రైతులు కేంద్రాల వద్ద ఇబ్బంది పడకుండా డిజిటల్ ఎంట్రీలు, స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని డిసిఓ శ్రీమాల కి విజయరమణ రావు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, విద్యుత్ శాఖ ఎస్.ఈ గంగాధర్ డి.ఈ రాజబ్రహ్మ చారి, , ఎ.ఈ లు, ఎ.డి.ఈ లు, పాక్స్ కార్యదర్శులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపిన డా.శ్రావణి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 22 :** జగిత్యాల జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ కు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి డా. బోగ శ్రావణి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ అంబారీపేట, అంతర్గాం ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను గుర్తించి, ప్రజల అవసరాల నిమిత్తం అండర్ పాస్లు ఏర్పాటు చేయాలని కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విన్నవించారని డా. బోగ శ్రావణి తెలిపారు. ఎంపి కృషి ఫలితంగానే జగిత్యాల-కరీంనగర్ ఎన్ హెచ్ 563 హైవే నాలుగు లైన్ల విస్తరణతో పాటు, జగిత్యాల బైపాస్ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అంతర్గాం, అంబారీ పేట గ్రామాల వద్ద అండర్పాసుల ఏర్పాటు శుభ పరిణామమన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు.

## ఈనెల 25న బహిరంగ వేలం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 22 :** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయానికి చెందిన వినియోగానికి, పనికి రాని విద్యుత్ పరికరాలు, కంప్యూటర్ ఉపకరణాలు, ఫర్నీచర్, వుడ్ ఆర్టికల్స్‌ను ఈ నెల 25న బహిరంగంగా వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 11 గంటలకు పరేడ్ గ్రౌండ్ వద్ద వేలం నిర్వహిస్తామని, వేలంలో పాల్గొనే వ్యక్తులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ తో రూ.10వేల డిపాజిట్ మొత్తాన్ని చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. వేలం ప్రక్రియ పూర్తయిన అనంతరం డిపాజిట్ మొత్తం తిరిగి చెల్లిస్తామని, అర్హులైన వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేలం పాల్గొనే వ్యక్తులు ఆర్ఐ (అడ్మిన్) కిరణ్ కుమార్, 8712656812 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 22 :** బీర్పూర్ మండలంలోని కమ్మునూరు గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ సోమవారం యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థులకు పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతులు కల్పిస్తుందన్నారు. మూడేళ్ళు నిండిన చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యంను నిషేధించాలని కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 22 :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామముతో పాటు పలు గ్రామాలలోని మద్యం బెల్ట్ షాప్ లను మూసివేయాలని కోరుతు కోరుట్ల పేట గ్రామానికి చెందిన పలువురు యువకులు రాజన్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతి పత్రంతో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులకు కూడా వినతి పత్రం అందించారు. మద్యం దుకాణాల ద్వారాజరిగే నష్టాలను అధికారులకు వివరించారు. బెల్ట్ షాపులలో మద్యాన్ని చిన్న పిల్లలకు కూడా విక్రయిస్తుండటం ద్వారా చిన్న పిల్లలు, విద్యార్థులు, మైనర్లు మద్యానికి బానిసలు అవుతున్నారని, ఇళ్ల మధ్యలో మద్యం దుకాణం నిర్వహించడం వల్ల గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని యువకులు పేర్కొంటూ బెల్ట్ షాపుల మూలంగా ప్రజల ఆరోగ్యానికి, విద్యార్థులకు, పిల్లలకు జరుగుతున్న నష్టాలను ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళారు. కోరుట్లపేట యువకులు బెల్ట్ షాపులను నిషేధించాలని కోరుతూ ఇచ్చిన ఫిర్యాదుకు, వినతికి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు, బెల్ట్ షాపులపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హామీ ఇచ్చారనీ యువకులు తెలిపారు.

# అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ జూనియర్ కాలేజెస్ చుం-చం ఫ్రెషర్స్ డే సంబరాలు

## -ఐఐటిల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్,జూన్ 22 :** విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా కష్టపడి నెరవేర్చాలని మరియు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో సమాజంలో చాలా గొప్ప గుర్తింపు పొందగలుగు తామని మరియు సమయాన్ని వృధా చేయకుండా చదువులో పట్టు సాధించి అగ్రస్థానంలో నిలవాలని వారు చెప్పారు.విద్యార్థులు ఎవరైతే అగ్రస్థానం లో ఉంటారో వారికి భవిష్యత్తులో అవకాశాలు చాలా పుష్కలంగా ఉంటాయని తెలిపారు.ఎంతోమంది ప్రముఖులు చదువుతో ఖ్యాతి చెందారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ప్రత్యేకంగా వారు విద్యారంగంపై దృష్టి సారించడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు. విద్యారంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారని వారు చెప్పారు.మన తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల యొక్క పాత్ర చాలా ప్రశంసనీయమైనదని మరియు విద్యార్థులకు నమ్మశక్యము గానీ ఫలితాలను సాధించి దిక్సూచి గా నిలుస్తున్నదని కొనియాడారు. నరేందర్ రెడ్డి చేస్తున్నటువంటి కృషి చాలా ఆదర్శనీయమైనదని మరియు వారు అవలంబిస్తున్నటువంటి విద్యా విధానాలు చాలా చాలా గొప్పవాని కొనియాడారు.డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు గత 36 సంవత్సరాలుగా తరగని ఉత్సాహంతో ఘన విజయాలే లక్ష్యంగా ముందుకు పయనిస్తూ సమాజంలో అగ్రస్థానంలో నిలుస్తున్నామని వారు చెప్పారు. విద్యార్థుల సైతం అధ్యాపకుల యొక్క సూచనలను పాటిస్తూ చాలా గొప్ప ఫలితాలు సాధిస్తున్నారని గుర్తు చేశారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు 109 మంది విద్యార్థులు భారతదేశ ప్రఖ్యాత ఐఐటీలలో, ఎన్ఐటీలలో,ఐఐఐటిలలో సీట్లను సాధించి నూతన చరిత్రకు బీజం వేశారని వారు చెప్పారు.ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే కాకుండా వారిలో విశ్వాసం నింపతూ పలు పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడం మరియు విజయం సాధించడానికి ప్రోత్సాహాన్ని అందించడం జరుగు తుందని వారు చెప్పారు.ఐఐటీలలో, ఎన్ఐటీలలో ట్రిపుల్ ఐటీలలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించినందుకు నరేందర్ రెడ్డి గారిని తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 22 :** సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే ఫిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి,వినతులు, ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారుని కి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్‌డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటి కప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి,ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# విమర్శలకు అభివృద్ధి పనులతోనే సమాధానం

## -జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 22 :** అభివృద్ధి పనులతోనే విమర్శకులు సమాధానం చెబుతానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.రాయికల్ మండలం లోని బషీర్‌పల్లి - చింతలూరు గ్రామాల మధ్య రూ.68లక్షల వ్యయంతో చేపట్టిన రహదారి పనులను సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిపై వస్తున్న విమర్శలకు తాము చేపడుతున్న అభివృద్ధి పనుల ద్వారానే సమాధానం చెబుతామని అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో జగిత్యాల నియోజక వర్గానికి సుమారు రూ.200 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరయ్యాయని తెలిపారు.హామ్ స్కీమ్ కింద పలు కొత్త రహదారులకు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. రాయికల్ మండలంలో ఉప్పుమడుగు-లింగాపూర్-ధవన్‌పల్లి రహదారి, జగిత్యాల-కండ్లపల్లి-కిష్టంపేట రహదారి,మూటపల్లి-కొత్తపేట డబుల్ రోడ్డు, కొత్తపేట-లింగాపూర్ (వయా వడ్డెర కాలనీ) రహదారి,లింగాపూర్-తాట్లవాయి డబుల్ రోడ్డు తదితర పనులు మంజూరయ్యాయని చెప్పారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవు తాయని వెల్లడించారు.అదేవిధంగా, ఈజీఎస్ కింద రూ.2.30కోట్లతో రోడ్డు



పనులకు ఆమోదం లభించిందన్నారు. హామ్ స్కీమ్‌లో నిర్మించే రహదారులను 15 సంవత్సరాల పాటు కాంట్రాక్టర్ నిర్వహణ బాధ్యతలు చేపడతారని తెలిపారు. రాయికల్ మండలంలోని దాదాపు అన్ని ప్రధాన రహదారులను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### బాధితుల సమస్యలకు

# తక్షణ పరిష్కారానికి చర్యలు



## -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 22 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 17 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# రైతులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూన్ 22 :

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల సమస్యలపై శాంతియుతంగా పోరాడిన తమపై బనాయించిన అక్రమ కేసులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మెట్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ.. 2021లో పసుపు, మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో పాటు, మూతపడిన ముత్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా ఐక్యవేదిక ఆధ్వర్యంలో మెట్‌పల్లి పాత బస్టాండ్ చౌరస్తాలో దాదాపు 5000



మంది రైతులతో శాంతియుతంగా నిరసన తెలిపినట్లు గుర్తుచేశారు. అధికారులను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తే.. అప్పటి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందని మండిపడ్డారు. ఉక్కుపాదంతో అణచివేసే ప్రయత్నం చేస్తూ, ఐదు వేల మందిలో 36 మంది రైతులపై కావాలనే అక్రమ కేసులు బనాయించారని రైతులు ఆరోపించారు. కేవలం వ్యవసాయంపైనే ఆధారపడి బతికే రైతులమని 2021 నుండి ఇప్పటివరకు దాదాపు ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. పంటలను, పశువులను వదిలేసి కోర్టుల పాలవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నాం.రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజా పాలన' అందిస్తూ రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వంగా ఉందని రైతు నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, గత ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులను పూర్తిగా రద్దు చేసి తమకు న్యాయం చేయాలని, వ్యవసాయం చేసుకునేలా దయ తలచాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, కోడిపెల్లి గోపాల్ రెడ్డి, బి. మల్లయ్య, బద్దం శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మారు మురళీధర్ రెడ్డి, వేముల కర్ణాకర్ రెడ్డి, నాగుల వామన్ రెడ్డి, ఏలేటి మహిపాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.